# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 177 పేజీలు - 8 బుధవారం 21 మే 2025


## క్వారీలో రాళ్లుకూలి ఐదుగురు కూలీల దుర్మరణం



**తొలి అక్షరం/చెన్నై,మే20:** తమిళనాడులోని శివగంగ జిల్లా మల్లకొట్టాయ్‌లోని ఓ ప్రైవేట్ రాళ్ల క్వారీలో మంగళవారం అకస్మాత్తుగా రాళ్లు కూలి ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మురుగనందం, ఆరుముగం, గణేశన్, ఆండిచామి, తమిళనాడుకు చెందిన వారు కాగా, హర్షిత్ ఒడిసాకు చెందిన వాడు. గాయపడిన వారిని మదురై ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతుల కుటు-ంబాలకు రూ. 4 లక్షల వంతున, గాయపడిన వారికి రూ. లక్ష వంతున తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. శిథిలాల్లో ఇరుక్కున్న మృతదేహాలను పోలీసులు, ఫైర్, సహాయ బృందాలు బయటకు తీశారు.



## సిఎం రేవంత్‌తో నష్యా కాన్సుల్ జనరల్ భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.



## కాళేశ్వరం కమిషన్ దూకుడు

●విచారణలో మరింత వేగం ●కెసిఆర్ తదితరులకు నోటీసులు ●జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం ●6న హరీష్ రావు, 9న ఈటెల హాజరుకు నోటీస్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు-మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు-అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే

వివరాలు 2లో

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

☛హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం

☛మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం

☛ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలసుల గుర్తింపు




**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసు లు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు-పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది.

వివరాలు 2లో



## 17 నెలలు..17 ప్రధాన పథకాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:**ప్రజా ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు పూర్తైన సందర్భంగా 17 ప్రధాన పథకాలపై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోస్టర్ విడుదల చేశారు. 17 నెలల పాలనలో అమల్లోకి తెచ్చిన 17 ప్రధాన సంక్షేమ పథకాల కరపత్రాలను గాంధీభవన్ లో ఆవిష్కరించారు. టిపిసిసి కార్యదర్శి బోడు రాకేష్ కుమార్ రూపొందించిన ఈ కరపత్రాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కోసం పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పోస్టర్లను వినియోగించనున్నారు. 'తెలంగాణలో ప్రజా ప్రభుత్వం 17 నెలల పాలనలో సంక్షేమం' అనే పేరున ఈ పోస్టర్లను పిసిసి అధ్యక్షుడు విడుదల చేశారు. **17 ప్రధాన పథకాలు ఇలా...**

వివరాలు 2లో

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

☛జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే

☛కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం

☛భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు

☛మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/పెద్దపల్లి,మే20:**భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు-చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు

వివరాలు 2లో



## గల్జార్‌హౌజ్ అగ్ని ప్రమాదం

☛ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ

☛మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు-, ఆరుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ నిర్ణయం నేపథ్యంలో హైదరాబాద్

వివరాలు 2లో

## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

☛పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి

☛తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా..?

☛సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:**మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను

వివరాలు 2లో

## చట్టం ముందు అందరూ సమానమే...

☛కాళేశ్వరం విచారణకు కెసిఆర్ హాజరు కావాలి ☛మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య

**తొలి అక్షరం/పెద్దపల్లి,మే20:**కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని,వివరాలు వెల్లడించాలని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటున్నానన్నారు. అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి



శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. తప్పు చేయకపోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్

వివరాలు 2లో

## 17 నెలలు..17 ప్రధాన పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 600లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, మూసీ ప్రక్షాళన, 63,310 ప్రభుత్వ ఉద్యోగాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్, వర్గీకరణ, ఫ్యూచర్ సిటీ వైపు అడుగులు, హెల్త్ యూనివర్సిటీలు తదితర వాటిని ఈ 17 నెలల కాలంలో ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది.

## గుల్జార్‌హౌజ్ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలపై స్పష్టతనిచ్చారు. ఈ విచారణ కమిటీకి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ వంటి కీలక పదవులలో ఉన్న అధికారులను నియమించారు. ఈ కమిటీ బాధ్యత, గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదం జరిగిన కారణాలు, ఘటన అనంతరం తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయడం. కేవలం కారణాలపై నివేదిక తయారు చేయడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు చేయాలి వంటి విషయాలపై కమిటీ- స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించనుంది. ఘటనపై నివేదిక అందిన అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వదని ఆయన స్పష్టం చేశారు. ఇటు-వంటి ఘటనలపై సున్నితంగా స్పందించడమే కాకుండా, తక్షణమే పరిష్కార మార్గాలు అన్వేషించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కమిటీ- ఏర్పాటు- ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

## చట్టం ముందు అందరూ సమానమే...

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసింది.

## హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** నగరంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటు-ంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

## వికారాబాద్ ప్రమాదపై సిఎం దిగ్భ్రాంతి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



## కాళేశ్వరం కమిషన్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్లాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడ్డాడని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించా దన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరితంగా నోటీసులు

● కెసిఆర్‌కు నోటీసులపై కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ-సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాట్లు- ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ-సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ-సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

# కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**హుటాహుటిన కెసిఆర్‌ను కలిసిన హరీష్ రావు**

**తొలి అక్షరం/గజ్వేల్,మే20:** కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కలిసారు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీ-సులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీ-సులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది.

# మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు.ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.

## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే20:** నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు-ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.



# ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం

**• ప్రారంబించిన మండల విద్యాధికారి కే మహాదేవ రెడ్డి**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎం)నందు మండల విద్యాధికారి కే.మహాదేవ రెడ్డి ప్రారంబించటం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు తేదీ: 20.05.2025 నుండి 24.05.2025 వరకు ఐదు రోజులు పాటు నిర్వహించడం జరుగుతున్నదని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సి. హెచ్. చిత్తరంజన్,జి.శ్రీను, ఏ.ఎల్లయ్య,పి.రామక్రిష్ణ డి.సంతోష,పి.రవీందర్ రెడ్డి, యన్.స్వామి,కే.వేణు,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలుగు చలన చిత్ర పరిశ్రమ గర్వించదగ్గ నటులు నందమూరి తారక రామారావుకి పుట్టిన రోజులు శుభాకాంక్షలు

**• దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ముదిగొండ వేంకటేష్**







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో జూనియర్ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్)జన్మదినం మే20వ తేదీ సందర్భంగా అభిమానులు ముదిగొండ వెంకటేష్ ,దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేసి అనంతరం మూగజీవాలకు పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ మీ నటనా ప్రతిభతో కోట్ల మంది అభిమానులను గెలుచుకున్న మీరు,ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్పూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు బుర్ర అయోధ్య,సందగళ్ళ శెఖర్, పబ్బు శ్రీనివాస్,యండి షాదిక్,దౌడి లింగస్వామి, చందుపట్ల సాయి నేత, కృష్ణ ముర్తి,కిష్టయ్య, పంతంగి.మధు, మహంకాళి జితేందర్,అజ్జి, అబ్బాస్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో బదిలీపై వెల్తూన్న, బదిలీ అయ్యి వచ్చి భాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్‌లకు సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా పదకొండు మంది తహసీల్దార్ ల బదిలీలు మంగళవారం రోజున బదిలీపై వెళ్లిన ఎమ్మార్వో అంజిరెడ్డిని, బదలీపై వచ్చి భాధ్యతలు చేపట్టిన నూతన ఎమ్మార్వో ఆంజనేయులు.వారి ఇరువురు తహసీల్దార్ లను సన్మానించిన ఆలేరు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. పూర్ణచందర్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, సురేష్, రికార్డు గదుల పర్యవేక్షణ అధికారి సురేష్, నాయబ్ తహసిల్దార్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భద్రయ్య, రికార్డ్ అసిస్టెంట్ భవాని నిరోషా, జూనియర్ అసిస్టెంట్ , రికార్డ్ అసిస్టెంట్ మహమ్మద్ అఫ్జల్, శ్రీకాంత్, మల్లేష్,బాలయ్య, సర్వేయర్ రోజన్ కుమార్,కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్, ధరణి ఆపరేటర్ నందు, సిబ్బంది కిష్టయ్య , కొత్త శ్రీనివాస్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల హిమాన్ష బాబుకి రాయిగిరి కమాను వద్ద చింతల యువసేన ఘన స్వాగతం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా రాయిగిరి కమాను వద్ద చింతల యువసేన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యుడు కేటీఆర్ కుమారుడు హిమాన్ష బాబు శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా మార్గ మధ్యలో ఘన స్వాగతం పలకడం జరిగింది. స్వాగతం పలికిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,దండ బోయిన బాలరాజు యాదవ్, గాజుల నవీన్ గౌడ్, మోతే మనోహర్, శ్రవణ్, రఘుమ రెడ్డి,మిర్యాల శేషు, ఇర్ఫాన్, పల్లెర్ల ప్రమోద్, సంపత్, రాజు, సాగర్, సోమశేఖర్ మణికంఠ, తదితరులు ఉన్నారు.



# ప్రజలు – విప్లవం,విముక్తి మార్గం..

**• ప్రజా యుద్ధ పంథాలో జననేత జనార్ధన్**

**• ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** ప్రజలను విప్లవం,విముక్తి కోసం దీర్ఘకాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథా మార్గంలో నడిపించిన కామ్రేడ్ జలగం జనార్ధన్ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గా అంచెలంచెలుగా ఎదుగుతూ,పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు విప్లవ కారుడు అని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ లు అన్నారు. మంగళవారం నాడు ఆలేరు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ జన్నుసార్ 4 వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా బిక్షపతి,జనార్ధన్ లు మాట్లాడుతూ,కాశ్మీర్ ఫెహల్గామ్ ఘటన అనంతరం చోటుచేసుకున్న యుద్ధ పరిణామాలు, పరిస్థితులను ప్రజలకు వివరించడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిదని,యుద్ధం వద్దు శాంతిని నెలకొల్పుటకు ప్రయత్నాలను మొదలుపెట్టాలని చెప్పిన దేశ ప్రజల అభిప్రాయాలను ఏ మాత్రం లెక్కచేయని మోడీ ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ముందు సాగిలపడిన బీజేపీ మోడీ ప్రభుత్వం అమెరికా యుద్ధాన్ని ఆపాలని అదేశించగానే జీ హుజూర్ అని యుద్ధాన్ని ఆపిందని విమర్శించారు.దేశ ప్రజల, ప్రజాస్వామిక వాదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని ఎంత చెప్పినప్పటికీ వినకుండా తన అప్రజాస్వామిక అణిచివేత దోరణీని కొనసాగిస్తూ ఆదివాసీలను, మావోయిస్టులను చంపుతున్న దుర్మార్గపు చట్టాలను కొనసాగిస్తూనే ఉన్నదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా,డివిజన్ నాయకులు మామిడాల సోమయ్య,ఆర్.సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, సాదుల శ్రీకాంత్, మాలోత్ మోతీలాల్, వగ్గు మల్లయ్య,గడ్డం మంకయ్య, చిర బోయిన కొమురయ్య, నమిలే స్వామి, తలారి వెంకటేష్, చింతకింది సత్యనారాయణ, కుర్రి సత్యనారాయణ, మామిడాల సావిత్రి,తమ్మడి రమేష్, యెలగందుల సిద్దులు, ఆర్.ఉదయ్, వంగాల నర్సింహారెడ్డి, ఇక్కిరి బీరయ్య, పంజాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**• మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ నందు దాదాపు 500 మంది నిరుపేదలకు మహ్మద్ ఫరీద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ మానుకోట ప్రజలకు గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకరన్న పుట్టినరోజు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.శంకర్ అన్న మానుకోట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి, ప్రజల అభ్యున్నతి కోసం తన సంకల్పం ఇంకా జన హృదయాల్లో నిలిచి ఉంది.కాబట్టే ప్రజలు ఇప్పటికీ తను చేసిన మంచి కార్యక్రమాలను గుర్తుపెట్టుకుని ఆయనను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

# జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ

**• కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజీ బ్లాక్, జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు,ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్ లను అడిగి తెలుసుకున్నారు,ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని, హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు,సదరం క్యాంపుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశంలో వారి కి సేవలు అందించడానికి యుఐడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు,స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల,విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ఆసుపత్రికి వచ్చే పేషెంట్,లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాల న్నారు,ఆస్పత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు , సానిటేషన్ నిర్వహణ తదితరాంశాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు,కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.



# యాదగిరీశుడిని దర్శించుకున్న కల్వకుంట్ల హిమాన్ష





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) మనువడు కల్వకుంట్ల హిమాన్ష దర్శించుకున్నారు. హిమాన్ష తన స్నేహితులతో కలిసి యాదగిరి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి చేరుకున్నారు. దర్శనం కల్వకుంట్ల హిమాన్షకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్వకు ంట్ల హిమాన్ష వెంట మాజీ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి , పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ఆలయ వీధుల్లో హిమాన్ష కలియ తిరిగారు. ఆలయ ప్రాముఖ్యత గురించి తన స్నేహితులకు హిమాన్ష వివరించారు.

# మోత్కూర్ తహసీల్దార్‌గా భాద్యతలు స్వీకరించిన జ్యోతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం మంగళవారం రోజున బదిలీపై వచ్చి మోత్కూర్ తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన పి. జ్యోతి.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి ఘనంగా నిర్వహించారు.

# శంకర్ గౌడ్‌కి శ్రీకనక దుర్గమాత వార్షికోత్సవ పత్రిక అందచేసిన కొలుపుల హరీనాథ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** శ్రీ కనకదుర్గ మాత 10వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక గౌడ సంఘ కార్యాలయంలో ఆలేరు గౌడ సంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్ గౌడ్ మరియు డైరెక్టర్లకు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, బేతి రాములు, మంగ నరసింహులు, జూకంటి ఉప్పలయ్య, తునికి దశరథ,తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ఆర్థిక సహాయాన్ని కోరిన ఆలయ కమిటీ సభ్యులు.

# మంత్రి సీతక్కకి పూల మొక్క అందించిన దైద వెంకన్న

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** వాల్ట్ చట్టం తెలంగాణ రాష్ట్ర నీరు. భూమి మరియు చెట్ల చట్టం టీజీ వాల్ట అథారిటీ సమావేశం మంగళవారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అధ్యక్షతన తెలంగాణ సెక్రటేరియట్ లో తన ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి మనుకోటకు చెందిన ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్నకు అవకాశం దక్కింది. ఈ సమావేశాల్లో పలు అంశాల పై చర్చించారు.అనంతరం సీతాక్కకు ఆక్సీజన్ ఇచ్చే మొక్కను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**● తెలిపిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం ఆత్మకూరు(ఎం)మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జన్మదినం. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీ ధర్ రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు దయ్యాల కుమారస్వామి, బిజెపి నాయకులు,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## హిమాన్షును ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ నేత యశిల్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు బాబు దర్శించుకున్నారు. దర్శనానికి వెళ్లే ముందు ఆయనకు భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జీవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల్ని కాలరాసే లేబర్ కోడ్ రద్దు చేయాలి

**- సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు**



**తొలి అక్షరం/రామన్నపేట మే 20:** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభించే కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక లోకం సంఘటితంగా తిప్పి కొట్టాలని సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను,నూతనగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ జాతియోత్పత్తిలో ప్రధాన భాగమైన కార్మికుల పనికి కనీస వేతనాలు ఇవ్వకుండా సమ్మెలు చేయకుండా పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కొడ్లను తీసుకురావడం సరికాదాన్నారు. వెంటనే కొడ్లను రద్దు చేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు నకిరేకంటి రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, గాదె నర్సింహా,గోరయ్య, యాదమ్మ, కొమ్ము కవిత,గురుకు ఉప్పలమ్మ, భారతమ్మ, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ జిలుగు విత్తనాలు అందుబాటులో కలవు

**- రామన్నపేట మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలీ ఖాన్**



**తొలి అక్షరం/రామన్నపేట మే 20:**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సింగిల్ విండో)- రామన్నపేట నందు పచ్చిరొట్ట ఎరువుల కింద జీలుగు జనుము విత్తనాలు అందుబాటులో కలవు. సబ్సిడీ పోను జీలుగా విత్తనాలు 30 కిలోల బస్తా కు రేటు 2137/- జనుము 40 కిలోలకు 2510/- రూపాయలు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పశువుల పెంట అందుబాటులో లేని రైతులు బదులుగా పచ్చి రొట్టెలను సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాల్సిందిగా రామన్నపేట మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలీ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపినారు

## ప్రభుత్వం కల్పించిన బెస్ట్ అవైలబుల్ పథకంను వినియోగించుకోవాలి

**● జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మాడిశెట్టి నరసింహస్వామి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** 2025-26 విద్యా సంవత్సరానికిగాను బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ , నాన్- రెసిడెన్షియల్) పథకం లో భాగంగా, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి మహబూబాబాద్ జిల్లాలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం.నరసింహస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.1వ తరగతి విద్యార్థులు (నాన్- రెసిడెన్షియల్) పథకం క్రింద మరియు 5వ తరగతి విద్యార్థులు ( రెసిడెన్షియల్) పథకం ద్వారా డ్రా పద్ధతి ప్రకారం కలెక్టర్ గారి అద్వర్యంలో ఎంపిక చేయబడునని, ఇందుకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని 5వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మరియు నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.42,000/- చొప్పున చెల్లించబడునన్నారు.బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (నాన్- రెసిడెన్షియల్) పథకం లో భాగంగా 1వ తరగతి విద్యార్థులకు ట్యూషన్,తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మరియు నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.28,000/- చొప్పున చెల్లించబడునన్నారు.దరఖాస్తు ఫారముల కొరకు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్. నెం. 17) నందు 20/05/2025 నుండి ప్రతి పని దినములలో ఉదయం: 10.30 నుండి సాయంత్రం: 5.00 గంటల వరకు దరఖాస్తు ఫారములు ఇవ్వబడును మరియు పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తేది: 26/05/2025 వరకు మాత్రమే ఈ కార్యాలయం నందు మహబూబాబాద్ జిల్లలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ స్వీకరించబడునని ఇట్టి అవకాశమును పాఠశాలలు సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా నరసింహస్వామి పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర అంశాలపై రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**● టోల్ ఫ్రీ నెంబర్: 7995050789 ..**








**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, కేంద్రాల నిర్వహణ సంబంధిత అంశాలపై రైతుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 7995050789కేటాయించడం జరిగిందని, షిఫ్టుల వారిగా సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్ లో ఉంటారని,రైతులకు, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఈ నెంబర్ లో సంప్రదించాలని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, లు తెలిపారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రారంభం అయినా రోజు నుండే ఈ కంట్రోల్ రూమ్ పనిచేయడం జరుగుతుందని, సమస్య లు వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత కేంద్రాల నిర్వహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

## నాగారం గ్రామంలో కుల బహిష్కరణ వివాదంపై విచారణ చేపట్టిన నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్

**తొలి అక్షరం/ నెక్కొండ మే 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో కుల బహిష్కరణ వివాదమై కంప్యూటర్ యుగంలో కుల బహిష్కరణ అనే శీర్షిక దిన పత్రికలో వచ్చిన విషయమై గౌరవ నెక్కొండ తహసీల్దార్, నెక్కొండ సీ ఐ చంద్రమోహన్, మరియు ఎస్సై మహేందర్ పటేల్, నాగారం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. గతంలో కూడా కుల బహిష్కరణ విషయమై జనవరి 30న నెక్కొండ తహసీల్దార్, నెక్కొండ సీఐ మరియు ఎస్సై విచారణ చేసి అందరూ కలిసి ఉండేలా తెలియజేయడం జరిగింది. ఆ విషయంపై నాగారంలో చర్చ జరగడం జరిగింది. గ్రామ పెద్దల సమక్షంలో రైతు వేదిక నందు అందరి సమక్షంలో విచారణ చేయగా, గ్రామ పెద్దలు కుల పెద్దలు అందరూ కూడా కలిసి ఉంటామని, నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఇలాంటి కుల బహిష్కరణలు పునరావృతం అయితే పోలీస్ కేసుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు కుల పెద్దలకు తెలియజేయడం జరిగింది.



## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకంను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

**● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (54) మందికి రూపాయలు 1.75/- కోట్లు,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 04 మందికి రూపాయలు 14.65/- లక్షలు, మొత్తం 1.89- కోట్ల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (58) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది.తెలంగాణ ఐ పాస్ ద్వారా (28) యూనిట్లుకి, 30.7 కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, మహబూబాబాద్ మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు,పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు,ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని,యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు,ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు , లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహోత్సవం

**● అమ్మవారికి ఘనంగా బోనాలు..మొక్కుల చెల్లింపు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలో మంగళవారం రోజున శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ పెద్దఎత్తున బోనాలు ఏర్పాటు చేసి ఎల్లమ్మ తల్లికి సమర్పించడం జరిగింది. కళ్యాణం అనంతరం అమ్మవారికి వడి బియ్యం పోయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి 3వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దీనితో గ్రామంలో సందడి వాతావరణంతో పాటు కుటుంబాలలో బంధు మిత్రులతో ఆనంద కోలాహలంగా నెలకొంది. గ్రామ పెద్దలు రావి సుమలత వెంకటరెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్లు నానం పద్మ కృష్ణ , రావి శ్రీహిత రాజేందర్ రెడ్డి , కాటిక అనుజారాణి జంగయ్య , సురపంగ మాధవి ఐలయ్య , రాజు , గ్రామ మాజీ ఉపసర్పంచ్ యాట రాజు , బురుగు లక్ష్మారెడ్డి , నల్లమాసు అశోక్ , రాజు , శివరాజు , స్వరూప స్వామి , భాస్కర్ , మజ్జిగ లక్ష్మీ కిష్టయ్య , దంతూరి శ్రీనివాస్ , బురుగు భగవంతు రెడ్డి , సొల్లేటి కిష్టయ్య తుమ్మల సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కాలువలు, ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం

**● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** సాగునీటి కాలువలపై ,ప్రాజెక్టుల నిర్మాణంపై హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమేల్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు. బునాదిగాని కాలువ ,తుర్కపల్లి మండలంలోని గంధ మల్ల ప్రాజెక్టుపై పలు విషయాలు అధికారులతో చర్చించారు. తొందరలోనే గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహకలు జరుగుతున్నాయి అని అన్నారు.బునాదిగాని కాలువ నిర్మాణం పనులుపై చర్చించారు.



# గర్భస్థ పిండలింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపై దృష్టి సారించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే20:** గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయు స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలి అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు నేడు కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం మరియు మల్టీ మెంబర్ అప్ప్రాప్రియేట్ అథారిటీ మీటింగ్ కలెక్టర్ చాంబర్లో నిర్వహించడం జరిగినది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మీటింగ్ ఎజెండా గురించి వివరించడం జరిగినది.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ....అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా చూడాలి అని తెలిపినారు.వరంగల్ జిల్లాలోనీ కొన్ని మండలాలలో లింగ నిర్ధారణ చేయడం వలన అక్కడి సెక్స్ రేషియో నిష్పత్తి చాలా వ్యత్యాసముగా ఉన్నది. ఇట్టి వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని తెలిపినారు.జిల్లా కోర్టు నుండి వచ్చిన జిల్లా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ...గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయు వారి పైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపినారు.కమిషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ నుండి వచ్చిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ మా పోలీస్ శాఖ నిరంతరము పర్యవేక్షణ జరుపుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నదని తెలిపినారు.జిల్లాలోని ఏ స్కానింగ్ సెంటర్ పైన అనుమానం ఉన్నట్లయితే వారిపైన తక్షణమే తనిఖీలు చేసి గుర్తించి పోలీస్ శాఖ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరినారు.మండల పరశురాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయకుండా ఉండాలంటే ప్రజలలో అవగాహన కల్పించాలని వారికి కరపత్రాల ద్వారా, కళాజాత ద్వారా, అవగాహన కల్పించాలని తెలిపినారు. మా ఎన్జీవో నిరంతరము ప్రజలకు అవగాహన కల్పిస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా పర్యవేక్షిస్తున్నామని పిలిపినారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వరంగల్ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా , తల్లిదండ్రులకు ,గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని కోరినారు. భ్రూణ హత్యలు మానవ వికాసానికి ప్రమాదాలు కాబట్టి భవిష్యత్తు తరాలకు ఆడపిల్లలు ఎంతో అవసరము కాబట్టి నేడు ఆడ మగ అనే భేదం లేకుండా అందరినీ సమానంగా గౌరవించి ఆడపిల్లలను చదివించాలని, పెరగనివ్వాలని, ఉద్యోగ అవకాశాలలో సమన్యాయము చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ఏసిపి మామునూర్ తిరుపతి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న, డిడబ్ల్యుఓ శాఖ నుండి వచ్చిన శ్రీదేవి ఇన్స్పెక్టర్ సి సి ఆర్ బి కమలాకర్,సీసీ నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో సునామి సృష్టించిన జూనియర్ ఎన్టీఆర్ బర్త్డే వేడుకలు..

- ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ బర్త్డే సంబురాలు..
- జై ఎన్టీఆర్ అంటూ సాయిబాబా థియేటర్లో అభిమానుల అంబరానంటిన సంబరాలు..
- హ్యాపీ బర్త్డే ఎన్టీఆర్ అంటూ అభిమానుల కేకలతో ఓరెత్తిన సాయిబాబా థియేటర్..





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 20:** షాద్ నగర్ పట్టణం లో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మ దిన వేడుకలు నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ పట్టణం లోని సాయి బాబా థియేటర్లో యమదొంగ సినిమా సెకండ్ షో రిలీజ్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు థియేటర్ ముందు కాసేపు సందడి చేశారు.బ్యాండ్ మేళాలతో.. బాణాసంచా కాల్చి చిందులు వేశారు. అనంతరం బర్త్ డే కేక్?ను కట్ చేసి.. జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు..జై ఎన్టీఆర్ అంటూ సాయిబాబా థియేటర్లో అభిమానుల సంబరాలు అంబరాన్ని తాకాయి. హ్యాపీ బర్త్డే మై డియర్ బాస్ ఎన్టీఆర్ అంటూ అభిమానుల కేకలతో ఓరెత్తిన షాదనగర్ పట్టణం.. ఈ కార్యక్రమం లో పాలకొండ రజిని కాంత్, అందె జంగరాజ్, ఇస్నాతి సత్యం, బాలరాజ్, బూర్గుల రమేష్,బబ్లు, నర్సింగ్ రావు, విజయ్, హరీష్, సురేష్, రామస్వామి, సి హెచ్. కుమార్, శంకర్ రాథోడ్, సాయి శ్రీకృష్ణ, శ్రీకాంత్, సలీమ్, వేణు, చంద్రశేఖర్, చంటి, శ్రీకాంత్, సలీమ్, విగ్నేష్, మహేందర్, సుధాకర్, రాజ్, నర్సింహా, శంకర్, సాయి బాబా యాజమాన్యంలు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట.. మన గ్రామీణ సంస్కృతికి నిదర్శనం

- బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్
- వెలిజర్లలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 20:** బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం మన గ్రామీణ ప్రాంత దైవ సంస్కృతికి నిదర్శనమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అన్నారు. వెలిజర్ల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బొడ్రాయిని గ్రామ దేవతగా భావించి, అమ్మవారికి బోనాలు సమర్పించడం గ్రామీణ ప్రజల ఆనవాయితీ అని, భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తే మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామ మధ్యలో ప్రతిష్టించే బొడ్రాయిని శక్తి స్వరూపిణిగా భావిస్తూ బోనాల ఉత్సవాలు, ఇతర ఉత్సవాల భక్తి కార్యక్రమాలలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి గ్రామీణ ప్రజల మొక్కులు తెలుసుకోవడం మన గ్రామీణ హిందూ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత మూడు రోజులపాటు గ్రామంలో వివిధ దేవత మూర్తుల దేవాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలతో పాటు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక భావనతో నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవాలలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా, చందు నాయక్, అశోక్ రెడ్డి, శివరాజ్ గౌడ్, జంగయ్య, సంతోష్ నాయక్, లక్ష్మయ్య, విష్ణు గౌడ్, దొడ్డి రవి, రఘు గౌడ్, యాదయ్య, సురేష్, వెంకటేష్, మహేష్ తదితరులు మరియు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం

- మతోన్మాద విధానాలతో లౌకికత్వానికి ప్రమాదం
- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్




**తొలి అక్షరం/నర్సంపేట, మే 20:** దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు ఎదేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదని అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిమాన్షుకు ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు రావు మంగళవారం రోజు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా హిమాన్షుని బిఆర్ఎస్ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో వివేర హెుటల్‌లో కలిసి శాలువతో సన్మానించారు.భువనగిరి మునిసిపల్ మాజీ చైర్మన్ యాంబోయిన ఆంజనేయులు , బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ , భువనగిరి టౌన్ అధ్యక్షులు కిరణ్ ,బిఆర్ఎస్ యువ నాయకులు జడల యాశీల్ గౌడ్,రచ్చ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అభినందనలు

**- ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్**

**తొలి అక్షరం/ఖమ్మం, మే 20 :** సోమవారం ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన తిరంగా ర్యాలీ లో కొన్ని అవాంఛనీయమైన సంఘటనలు జరగటం వలన పోలీ స్ డిపార్ట్మెంట్ వారు రెండు వర్గాల వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం జరిగింది. స్టేషన్లో ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రశాంతమైన వాతావరణం తెచ్చారన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా ఉండేటట్టు ఉండాలని ఇరువార్గాలకు చెప్పి పంపించడం జరిగిందన్నారు . దీనికి గాను ఖమ్మం పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్ అభినందనలు తెలిపారు.

## దళిత విద్యార్థిని కులం పేరుతో దూషించి కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

**- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**

**తొలి అక్షరం/చిట్యాల, మే 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ తో కలిసి మాట్లాడారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపం లోని ఓ కళాశాలలో జేమ్స్ అనే దళిత విద్యార్థి బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అతని అదే కళాశాలలో చదువుతున్న యశ్వంత్ నాయుడు కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా అవమా నించినాడని అలా కులం పేరుతో అవమానించ వద్దని అన్నందుకు జేమ్స్ పై కక్ష పెంచుకుని యశ్వంత్ నాయుడు రౌడీ షీటర్ రూపేష్, మరో రౌడీ షీటర్ కొందరి వ్యక్తులతో కలిసి కారులో కిడ్నాప్ చేసి పిడు గుద్దులు గుద్దుతూ కులం పేరుతో దూషిస్తూ హాకీ స్టిక్స్ తో పాటు రాడ్ల దాడి చేసి కత్తి తో తలపై గాయపరిచి మానవత్వం మంట గలిపి నా ట్టమూత్రం తాగించిన దుండగులను చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పలు శుభకార్యల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్

**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా మే 20:** పటాన్‌చెరు మున్నూరు కాపు భవనంలో నిర్వహించిన రాజు గారి కుమార్తె పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. నందిగామలోని YSR బాంకెట్ హాల్‌లో మిత్రుడు సంతోష్ కుమార్తె తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి ఆశీర్వచనాలు అందించారు. శంకరపల్లి మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో జరిగిన MDR యువసేన సభ్యుడు రోషన్ సోదరి వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.





## కొమ్మాయిగూడెంలో కమ్యూనిస్టు దిగ్గజం సుందరయ్యకు నివాళి



**తొలి అక్షరం/రామన్నపేట మే 20:** జీవితమంతా ప్రజాసేవకే అంకితమిచ్చిన ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల కోసం పనిచేయాలని సిపిఎం కొమ్మాయిగూడెం శాఖ కార్యదర్శి శాంనగొండ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కూలీ సంఘాన్ని నెలకొల్పి కార్మికులు, కష్ట జీవుల హక్కుల కోసం ఉద్యమించాదన్నారు. సుందరయ్య ఆశయం కోసం ఉద్యమించాలన్నారు. సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు అంతటి నర్సింహా, బాణాల రాంరెడ్డి, గుణగంటి మల్లేశం, శాంగొండ రాము, సాగర్ల శేఖర్,దావనూరి ప్రశాంత్, ఆకిటి శ్రీను,కొండగడప వెంకటేశంతదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు.

### ం లంబాడా ఐక్యవేదిక( లైవ్ ) అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్



**తొలి అక్షరం/నెక్కొండ మే 20:** వరంగల్ జిల్లా నెక్కొండలోని అజ్మీర మంగ్య తండ గ్రామపంచాయతీకి చెందిన బానోతు అమ్మి– మేఘ్య నాయక్ కుమారుడు సురేందర్ –అఖిల ల విహహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ వార్డ్ నెంబర్ సుమన్, లంబడి ఐక్యవేదిక లైవ్ జిల్లా అధ్యక్షులు మలోతు దేవేందర్ నాయక్ జాదవ్,నెహ్రు నాయక్,విజేందర్, శివ,వార్డ్ నెంబర్ వెంకన్న లు పాల్గొన్నారు.


## విజయానికి గుర్తుగా బిజెపి తిరంగా యాత్ర



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం ఆపరేషన్ సింధూర్ విజయానికి గుర్తుగా జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జాతీయ నాయకులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.ఈ తిరంగా యాత్రలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ కుమార్ గౌడ్,వేముల అశోక్, పడమటి జగన్మోహన్ రెడ్డి, తుమ్మల మురళీదర్ రెడ్డి, గుజ్జ సోమనర్సయ్య గుప్తా,రచ్చ శ్రీనివాస్ నేత, బొట్టు అబ్బయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, గజరాజు కాశీనాథ్,బొబ్బల ఇంద్రారెడ్డి, బండారి సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి,మన్నెం మల్లారెడ్డి,తడిసిన మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాల విరమణ కార్యక్రమంలో (లైవ్) అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్

**తొలి అక్షరం/నెక్కొండ మే 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మామిడి తోట తండా అజ్మీర మంగ్య నాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన భానోత్ ప్రభావతి– రమేష్ దంపతుల కుమారుల, రమేష్ హనుమాన్ మాల విరమణ కార్యక్రమంలో భాగంగా సన్నీ బన్నీ, మేన అల్లుళ్ళు హనుమాన్ మాల విరమణ తో పాటు సన్నీ బన్నీల ను ఆశీర్వదించిన లంబాడా ఐక్యవేదిక( లైవ్) అధ్యక్షులు మాలో దేవేందర్ నాయక్ జాదవ్, నెహ్రు నాయక్, తండా వాసులు పాల్గొన్నారు



# గోదావరి జలాల తరలింపు రాజ్యాంగ విరుద్ధం

### • తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** గోదావరి పరిహక ప్రాంతంగా ఉన్న ఏజెన్సీ, ఆదివాసి గిరిజన ప్రాంతాల ప్రజలకు త్రాగు,సాగు నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలోని కృష్ణా బేసిన్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తరలించడం రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్ అన్నారు.మంగళవారం గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో గోదావరి జల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గోదావరి జలాల అవగాహన సదస్సులో చలకాని వెంకట్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ జీవో నెంబర్ 72, మున్నేరు నీళ్లను పాలేరుకు తరలించే జీవో నెంబర్ 98 లు అసంబద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన జీవోలని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జీవోల రద్దు కోరుతూ గోదావరి జల సాధన సమితి తరపున తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించిన ప్రాజెక్టులను, నిధులను మైదాన ప్రాంతాలకు లేదా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివాసి ప్రాంతాల్లో నెలకొన్న అనేక మౌలిక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు సాగు త్రాగు నీరు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి పరుస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే నక్సలైట్ల సమస్య తగ్గుతుందన్నారు. దీనికి భిన్నంగా ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సాయుధ బలగాలతో మావోయిస్టులను, ఆదివాసులను అణచివేయడం సమస్యకు పరిష్కారాన్ని చూపదని తెలిపారు.ఆదివాసి ప్రాంతాలకు కేటాయించిన అభివృద్ధి నిధులు దారి మళ్లకుండా ప్రభుత్వమే తగిన చర్య తీసుకుంటూ ఆదివాసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్ల కోసం, నిధుల కోసం వివిధ ప్రాంతాలు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతాల పట్ల ప్రభుత్వాల వివక్ష పూరిత నిర్లక్ష్యానికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన అన్నారు. మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉమ్మడి సరిహద్దుగా ఉన్న ఇల్లందు,మహబూబాబాద్, డోర్నకల్ ఆదివాసి గిరిజన నియోజకవర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం, స్థానిక మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. 50 సంవత్సరాలుగా మున్నేరు ప్రాజెక్ట్ పెండింగ్లో ఉండగా మున్నేరు ప్రాజెక్టును నిర్మించకుండా, ఈ ప్రాంత ప్రజలకు సాగు, త్రాగు నీరు ఇవ్వకుండా మున్నేరు నీటిని నాగార్జున సాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరుకు తరలించడం కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాజ్యాంగం కట్టుబడి ఉన్నప్పటికీ పాలకులు ఆదివాసి గిరిజన ప్రాంతాల పట్ల సవతి తల్లి ప్రేమను చూపడం సమంజసం కాదన్నారు. గోదావరి జలసాధన సమితి చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గోదావరి జల సాధన సమితి నాయకులు, అఖిలపక్ష నేతలు మల్లెల రామనాథం, కట్టెబోయిన శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, ధనియాకుల రామారావు, గుగులోత్ సక్రు, పానుగంటి రాధాకృష్ణ, వజ్రం నాగేశ్వరరావు, కత్తి సత్యం, గిన్నారపు మురళి తారక రామారావు, భూక్య హరినాయక్, అజ్మీర వెంకన్న, మాలోత్ మాన్య నాయక్, చిలక నరసయ్య, అంకెపాక కిరణ్, మల్లేల బిక్షపతి, చింతల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు పకడ్బందీ చర్యలు

### • గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం చాల ఉపయోగపడుతుంది

### • జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు,మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రమిశ్రా, డిఎఫ్ఓ విశాల్,సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఇందిర సౌర గిరి జల వికాసం పై సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు,ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగాలని, అటవీ భూముల పరిరక్షణ కృషి చేస్తూ అందరూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు,ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఆసక్తి కలిగిన ట్రైబల్ రైతులకు ఈ పథకం ఆవశ్యకతల గురించి వివరించాలన్నారు,ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం ట్రైబల్ రైతులను గుర్తించి వారి అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మహబూబాబాద్ జిల్లా పరిధిలోని బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, నెల్లికుదురు, మండలాలలో ప్రత్యేక సభల ద్వారా ఆసక్తి కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు,ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేసిరామ్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎవన్డీసీఎల్ ఎస్ఈ నరేష్, హార్టికల్చర్ మరియాన్న, ఐటిడిఏ అధికారులు రాజ్ కుమార్, వెంకన్న, వీరభద్రం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ మూడు సంవత్సరాల వేడుకలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 20:** భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్ లో, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, బాధితులు భరోసా సెంటర్ కి వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు మరియు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం ని అందించడం జరుగుతుందని తెలిపారు. మూడవ వార్షికోత్సవం సందర్భముగా, భరోసా తరుపున నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద 30,000 రూపాయలు ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది.మూడు సంవత్సరాల నుండి భరోసా సెంటర్, బాధితులకు అందించిన సేవలను ఉద్దేశించి భరోసా ఎస్సై ని మరియు భరోసా స్టాఫ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు, ఎస్ బి సి ఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య , రూరల్ ఎస్సై దీపికా,భరోసా సెంటర్ ఎస్సై ఝాన్సీ,షీ టీం ఎస్సై సునంద మరియు డి డబ్ల్యూ ఓ ధనమ్మ , సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, భరోసా సిబ్బంది జ్యోష్ణ,సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి మరియు షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వయోవృద్ధుల సేవ దైవంతో సమానం

### • జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి

### • పాలియేటివ్ కేర్ సెంటర్‌ను సందర్శించిన డిఎంహెచ్ఓ

**తొలి అక్షరం/ఖమ్మం, మే 20 :** జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని వయోవృద్ధుల కేర్ సెంటర్ ( పాలియేటివ్ కేర్ సెంటర్ ), క్యాన్సర్ బాధిత మహిళ పేషంట్ల వార్డులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వయోవృద్ధుల కేంద్రంలో వున్న రోగులను పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాలియేటివ్ కేర్ లో వున్న రోగులకు సేవలు చేయడమంటే ఆ దైవానికే సేవలు చేసినట్లుగా భావించాలని, ఈ స్థితిలో వున్నా ఇలాంటి పేషంట్లు ఇంటి దగ్గర ఉండడం వల్ల రోగులతో పాటు కుటుంబం సభ్యులకు కూడా మానసికంగా చాలా ఒత్తిడి ఉంటుందని, ప్రభుత్వం ప్రత్యేకంగా చివరి అవసాన దశలో వున్న పేషంట్ల కోసం పాలియేటివ్ కేర్ సెంటర్లను మానవతా దృక్పథంతో ఏర్పాటుచేసి, డాక్టర్, నర్సింగ్ ఆఫసర్లతో సేవలు అందిస్తున్నారన్నారు. కుటుంబ సభ్యులు కూడా పేషంట్ కు ఎప్పటికీ అందుబాటులో వుంటూ డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లతో పేషంట్ల వివరాలు, ఆరోగ్య పరిస్థితి, తగిన జాగ్రత్తలు తెలుసుకోవాలన్నారు. డాక్టర్, నర్సింగ్ స్టాఫ్ హాజరు పట్టిక, ఇన్ పేషంట్ల రిజిస్టర్, అందిస్తున్న సేవల వివరాలు, రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి సమీక్షించారు. డాక్టర్ ప్రేమలత, గైనకాలంజస్ట్ లతో పేషంట్ల కేర్ గురించి చర్చించారు. ప్రధాన ఆసుపత్రిలో వున్న తెలంగాణ దయాగ్నొస్టిక్ హబ్ లో రోగులకు చేస్తున్న వివిధ రకాల పరీక్షల గురించి పర్యవేక్షణ చేశారు. క్యాన్సర్, షుగర్, బి.పి. పేషంట్లు క్రమం తప్పకుండా డాక్టర్లు ఇస్తున్న మందులు వాడుతూ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పేషంట్లతో వచ్చిన 35 సంవత్సరాలు దాటిన కేర్ టేకర్లు కూడా అసంక్రమిత వ్యాధులు రాకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్, బి.పి, షుగర్ లాంటి వ్యాధులను నివారించగలుగుతామని డిఎంహెచ్ఓ డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు.



# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !



దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷–తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.గత ఆర్థిక సంవత్సరం 2024–25 జనవరి– మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024–25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024–25లో ఎన్ఎస్ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024–25 నాలుగో త్రైమాసికంతో పాటు– పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్ఎస్ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023–24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు–బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు



- డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ
- భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు

**న్యూఢిల్లీ,మే20:** భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్ర తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ.4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ పక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ పక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్ల తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ పక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ పక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. పక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

# దిద్దుబాటు చర్యలల్లో బీజింగ్

- ఖర్చులు తగ్గించుకోవాలని నేతలకు సూచన

**బీజింగ్,మే20:** అమెరికాతో టారిఫ్ యుద్ధం తరవాత పరిస్థితుల్లో కొంత ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో చైనా దిద్దుబాటు చర్యలకు దిగింది. దేశీయంగా ఖర్చులను తగ్గించుకునే పనిల పడింది. ఈ క్రమంలో మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు–, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.



# ఊరటనిచ్చే శాంతివచనం కావాలి !( ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,మే20:** బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన్ర సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి.సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించిన వారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.




# వార్-2 గ్లింప్స్ విడుదల

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, –టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మొత్తనికి ఆగస్ట్ 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది.


# కీరవాణిని సన్మానించిన పవన్ కళ్యాణ్

మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా



మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

# పట్టాలకెక్కిన తేజా సజ్జా మిరాయ్ మూవీ




హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయాడు. అయితే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్–అడ్వెంచర్ లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు.ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు–, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.


# ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు



ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌తో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు– తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వేళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ ఈ సినిమాను తన బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.

# రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో రీతూవర్మ దేవిక అండ్ డానీ వెబ్ సీరిస్

యంగ్ హీరోయిన్ మన తెలుగు అమ్మాయి రీతూ వర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షో కి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీ తో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్స్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు.ఇందులో రీతు వర్మ టీచర్ రోల్ లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు– తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది.కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.



# గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట..!

గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతో పాటు తరుణ్ రాజ్ కొండూరు కు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని.. దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని.. భవిష్యత్‌లో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది.ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ 60 రోజుల్లోగా చార్జిషీట్‌ని దాఖలు చేయలేకపోయారు.ఈ క్రమంలో రన్యారావు, తరుణ్ రాజ్ ఇద్దరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న బంగారం స్మగ్లింగ్ కేసులో డీఆర్‌ఐ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపులోకి తీసుకొని.. రూ.12.56 కోట్ల



విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.14.2 కిలోల విదేశీ బంగారు కడ్డీలను తీసుకెళ్తున్నట్లు ఆమె గుర్తించింది. ఇదే కేసులో తరుణ్ రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ముగ్గురు బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న కేంద్రం ముగ్గురిపై కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు నిందితులను నిర్బంధించడానికి చట్టం వీలు కల్పిస్తుంది. రాన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ విచారణ జూన్ 3వ తేదీకి వాయిదాపడింది.

# విడుదల తేదీ ప్రకటించిన 'రానా నాయుడు' సీజన్ 2

టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు . అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే.ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్. అయితే ఇప్పుడు తాజాగా విడుదల అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.ఈ వెబ్ సిరీస్‌ను జూన్ 13న నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కొత్త సీజన్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటించబోతుండగా.. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నాడు.

